(క్రిందటి సంచికనుంచి కొనసాగింపు)

# *1962*

## జులై

11. మూడు చిత్రాలు ఫ్రేమ్ కట్టటానికి ఇచ్చాను.

13. ఫ్రేమ్ కట్టిన చిత్రాలు రెండు తీసుకున్నాను.

17. సాయంత్రం బ్రిటిష్ కౌన్సిల్ –పోర్ట్రైట్ పెయింటింగ్ మీద ఒక పుస్తకం –పార్టిక్ హేస్టింగ్స్ జీవితం తీసుకున్నాను.

18. హేస్టింగ్స్ కేసెస్ చదివాను.

20. డాక్టర్ ఆంజనేయులు ఆయన భార్య వచ్చారు. ఆడెన్ దర్డీన్  ఆధారంగా గీసిన ఫ్రేమ్ కట్టిన లాండ్ స్కేప్ బహూకరించాను.

21. ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ వచ్చాయి.

24. ముందస్తు జీతం కోసం 150 /రూ టి.ఎ  కోసం అప్లికేషన్ పెట్టాను.

29. ఆంధ్రా అసోసియేషన్ సెక్రటరీ వీడ్కోలు పార్టీకి ఆహ్వానించాడు. 9 వ తేదీ నిర్ణయించాం. పూనా వదిలే ముందు షిరిడీ ,నాసిక్, మొదలైనవి చూడాలని

---

31. ఆఫీసులో వీడ్కోలు సాయంత్రం 5 గంటలకు. నా ప్రతిస్పందన 10 నిమిషాలు. ముందస్తు జీతం 710+టి.ఎ 150 వచ్చాయి.

## ఆగస్టు

2. పూనాలో చివరి పనిదినం.

7. ఎల్ బి హౌస్ కి వెళ్లి నేచర్ ఆఫ్ బయో గ్రఫీ కొన్నాను. 10/రూ. హిచ్ కాక్  సైకో చూడటానికి వెళ్లాను.

9. సాయంత్రం 6 గంటలకు టాక్సీలో ఆంధ్రా అసోసియేషన్ కు. సుబ్బులు కు నాకు దండాలు వేశారు. ఓంకార శాస్త్రి నా పుస్తకం గురించి ,మరొక అభిమాని నా వ్యక్తిత్వం గురించి మాట్లాడారు. కె. కుమారి సుబ్బులు గురించి మాట్లాడింది. నా ప్రతిస్పందన 10 నిముషాలు. దారినపోయే దానయ్య నాటకం చదివారు. 10. 30 కి సభ ముగిసింది.

10. పూనా వదిలాను.

13. బెజవాడకు వచ్చాను. వేమూరి ఇంటిని 125/ రూపాయిలకు  కుదుర్చుకున్నాను.

16. ఉదయం 11 గంటలకు ఆఫీసుకి. స్టేషన్ డైరెక్టర్ ని కలిసాను. నా ఆరోగ్యం దృష్ట్యా ఇంగ్లీష్ ప్రసంగాలు,పిల్లలు ,స్త్రీల కార్యక్రమాలు ఇచ్చాడు.

20. ఎ జె ఆర్ వచ్చాడు ఉదయం. ఫోటో తీసుకొనడానికి శేషయ్య కొడుకు వచ్చాడు.

22. జానకిరామ్ తో చదరంగం . సాయంత్రం నాలుగు గంటలకు మరో ఫోటో తీసుకొనటానికి శేషయ్య కొడుకు వచ్చాడు.

23. నేచర్ ఆఫ్ బయోగ్రఫీ చదివాను.

25. ఎ.జె.ఆర్ ఆరు తెలుగు నవలల వ్యాస పరంపరను ప్రచురిస్తున్న ఎక్స్ ప్రెస్ పత్రిక తీసుకొని వచ్చాడు. నా ఫోటో ప్రచురించబడింది. ఇప్పనపాడుకు

26. లైవ్స్ ఆఫ్ ది వైస్ ,సేజస్ లార్డ్ పీటర్ వ్యూస్ ది బుక్ చదివాను.

29. స్థానం నరసింహా రావు పై వ్యాసం --- ఆయిల్ స్కెచ్ ప్రారంభించాను. స్థానం వ్యాసం పూర్తి చేసాను.

30. లైవ్స్ అఫ్ ది విట్స్ పూర్తి చేసాను. ఆయిల్ స్కెచ్ కూడా పూర్తయింది.

31. రాత్రి 8. 30 కి  విజయవాడ చేరాను.

## సెప్టెంబర్

1. 3 గంటలకు పోస్టాఫీస్ కు వెళ్లి స్థానం పై వ్యాసం పోస్ట్ చేశాను.

4. 13 రోజుల ఆర్జిత సెలవు తరువాత ఆఫీసుకి

5. బయోగ్రఫీ చదివాను.

7. విద్యార్థి కోసం విచిత్రపు దొంగ ను ప్రాతిపదికగా చేసుకొని ఎవరు దొంగ నాటకం రాయటం ప్రారంభించాను.

8. నాటకం రాసాను.

9. మహాబలేశ్వరం ల్యాండ్ స్కేప్ ఆయిల్ స్కెచ్ పెయింట్ చేసాను.

11. నాటకం పూర్తి చేసి విద్యార్థికి పంపాను.

13. బయోగ్రఫీ చదివాను. గుండమ్మకథ సినిమాకు...

16. మహాబలేశ్వరం ల్యాండ్ స్కేప్ ఆయిల్ స్కెచ్ వేసాను.

17. అనురాగ ప్రస్థారం కథ రాసాను.

23. గురజాడ ప్రభావం ,వ్యావహారిక భాషా వినిమయం మొదలైన వాటి గురించి రచయితల అభిప్రాయాలతో గురజాడ అప్పారావు ప్రత్యేక సంచిక వెలువడింది. నా అభిప్రాయలు రెండు ప్రభలో వచ్చాయి. 17 వ తారీఖు నాడా? 23 వ తారీఖు నాడా? స్థానం సన్మానం హైదరాబాద్ లో.

24. కథ రాస్తూ...

25. కథ మరికొన్ని పేజీలు

27. బయోగ్రఫీ చదువుతూ ...

29. కృష్ణా పత్రికకు కథ పంపాను.

## అక్టోబర్

1. బయోగ్రఫీ పై పుస్తకం పూర్తి చేసాను.

7.ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుండి కాటూరి వెంకటేశ్వర రావు వచ్చారు. వెన్నెముక కాన్సర్. ఆంజనేయులు హైదరాబాద్ నుండి వచ్చాడు. సిగిరెట్లు తెచ్చాడు. కార్టూన్ 26/రూ . అందరం తెలుగు సినిమాకు సిరిసంపదలు.

8. ఆయిల్ స్కెచ్ ... అంతబాగా రాలేదు.

9. కొత్త ఆయిల్ స్కెచ్ ప్రారంభించాను.

10. నా పై శ్రీ వాత్సవ రాసిన వ్యాసం భారతిలో చదివి ఆయనకు అభినందనలు చెప్పాను. సుబ్బులు చదువుతుందని భారతి ఇంటికి తెచ్చాను. ఆమె సంతృప్తి చెందింది.

12. నాటకం మానవతకు దాని సేవ అనే అంశం పై బందా ఇస్తున్న ఉపన్యాసం వినటానికి మెడికల్ అసోసియేషన్ కు వెళ్లాను.

13. కొత్త ఆయిల్ పేపర్ స్కెచ్– రాయల్ అకాడెమి వారి రోడ్ అక్రాస్ ఎ వాలీ ప్రారం భించాను.

14. పర్వతం ల్యాండ్ స్కేప్ ఆయిల్ స్కెచ్ కొనసాగించాను.

15. నాలుగు రోజుల క్రితం మధుబాబు నవల రాతప్రతిని నా అభిప్రాయం కోసం పంపాడు.

21. బి. గోపాల రెడ్డి నన్ను చూడటానికి వచ్చాడు. భోజనం తరువాత రెండు చిత్రాలు తీసుకొని ఒంటిగంటకు వెళ్ళిపోయాడు.

23. రస్సెల్ రచన ది హిస్టరీ ఆఫ్.. ఫిలాసఫీ చదివాను.

24. నీఫా ,లడఖ్ సైన్యాలపై చైనా దాడి వార్తలు– తిరిగి రాసిన దొంగదొరికాడు నాటకాన్ని విద్యార్థి ప్రచురించింది.

28. జి. వెంకట సుబ్బయ్య వచ్చి చలం మీద పుస్తకాలు ఇచ్చాడు.

29. అంతిమ అజ్ఞానం నాటకం రాయటం..

30. ప్రీస్ట్లీ రచన ఆల్ అబౌట్ అవర్ సెల్వస్ చదవటం ప్రారంభించాను. అంతిమ అజ్ఞానం నాటకం రాస్తూ ...

## నవంబర్

1. నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు 23/రూ . ఒక రోజు జీతం. 338/రూ మాత్రమే వచ్చింది. బజారుకి వెళ్లి సిగిరెట్లు తీసుకొన్నాను. వి &కో నుండి 15 శాతం తగ్గింపుకు హిస్టరీ అఫ్ ఫిలాసఫీ ఈస్టర్న్ అండ్ వెస్టర్న్ సంపుటాలు తెచ్చుకున్నాను. 29/4.
2. లడఖ్ లో పరిస్థితి తీవ్రంగా ఉంది. 5.30 కి ఇంటికి. గొర్రెపాటి వెంకట సుబ్బయ్య టీకి వస్తూ సాహితి పత్రిక తెచ్చాడు. అందులో కె.వేణుగోపాలరావు తన వ్యాసంలో నా కథల మీద ఒక అంచనా ఇచ్చాడు.
3. ప్రోగ్రాం సమావేశంలో గోపీచంద్ మరణానికి మౌనం పాటించాం. తాపీ ధర్మారావు ,డి. రామానుజ రావు హైదరాబాద్ రేడియో నుండి గోపీచంద్ కు నివాళులు ఇచ్చారు.

6. గోపీచంద్ పై వ్యాసం 4 పేజీలు రాసాను. ఈస్టర్న్ ఫిలాసఫీ 1వ సంపుటి చదువుతూ ..

7. గోపీచంద్ పై వ్యాసం ఆఫీసు లో పూర్తి చేసాను. వై ఎస్ కు చూపించాను. పెద్దగా మెచ్చుకోలేదు. సరిచేసుకొమ్మని సూచనలూ చేయలేదు. వెంకటేశ్వర రావు కు చూపించాను. సుబ్బులు నా రచనలను ఎలాగూ అంచనా వేయలేదు. ఈస్టర్న్ ఫిలాసఫీ –రాధాకృష్ణ రచన ఇండియా&చైనా చదివాను.

8. శివరామారావు గోపీచంద్ వ్యాసంలో ఒకటి రెండు సవరణలు చేసాడు. ఆంధ్ర పత్రిక కు పోస్ట్ చేసాను. స్టేషన్ డైరక్టర్ నేషనల్ డిఫెన్స్ కోసం నిధులు సేకరించటానికి ఆకాశవాణి కోసం రెండు గంటల కార్యక్రమం రూపొందించమని చెప్పాడు. నేను 12 నినాదాలు తాయారు చేసాను.

10. 10 నుండి 12 వరకు పెయింటింగ్ –నాటకం రాయటం.

12. నవంబర్ భారతి లో బుచ్చిబాబు పై వై ఎస్ ఎన్ వ్యాసం . మరిన్ని నినాదాలు సిద్ధం చేసాను.

13. అంతిమ అజ్ఞానం నాటకం రాసాను.రాధాకృష్ణ ఇండియా&చైనా చదివాను.

14. అంతిమ అజ్ఞానం పూర్తయింది.

15. రేడియో వినటం పై కవిత్వం రాసాను.

18. ఆయిల్ పెయింటింగ్ ..

19. బ్యాంకు కు వెళ్లి ఆంధ్రప్రభ గురజాడపై రాసిన పేరాకు పంపిన 15 రూ చెక్కుకు డబ్బు తీసుకున్నాను.

23. రంగస్థల నాటకం అనుకున్నది–అయినది చిత్తు ప్రతి పూర్తయింది.

24. రంగస్థల నాటకం శుద్ధ ప్రతి సగం అయింది.

25. రాత్రికి నాటకం పూర్తయింది. ఆంధ్రప్రభలో గోపీచంద్ పై వ్యాసం ప్రచురించ బడింది.

26. అనుకున్నది–అయినది పూర్తి చేసాను.

28. కళాకారులకు నాటకం ప్రతులు పంచాను. అనుకున్నది–అయినది ఓ.హెన్రి కథ అగ్రీడీ అపాన్ ఆధారంగా రాసిన నాటకం.

30. చైనావాల్ మీద కవిత ,గిరీశం కొత్త పాతలు స్కెచ్ లు రాసాను. ఉపయోగించు కోమని వై ఎస్ కు ఇచ్చాను.

## డిసెంబర్

1. 642/జీతం

3. చైనా విప్లవం మీద కాళేశ్వర రావు పుస్తకం పూర్తి చేసాను.

4. గిరీశం కొత్తపాతలు కె.వి.ఎస్. కె చదివాడు.అంత బాగా లేదు.స్పష్టత లేదు.

8. స్టేజ్ ఏర్పాట్లు చేయటానికి 10 గంటలకు ఆఫీసుకు. వై.ఎస్.ఎన్ సూచన ప్రకారం

చివరి దృశ్యం లో మార్పులు చేసి 12 తరువాత ఇంటికి. 6.30 కి ప్రదర్శన ప్రారంభం అయింది. రెండవ అంశం నాటకం. 25 నిమిషాలు. బాగుంది. ప్రేక్షకులు చక్కగా స్వీకరించారు.

11. కమిటీ సభ్యులతో కూర్చుని రంగస్థల ప్రదర్శన లెక్కలు చూసాను. 3207 రూపాయలు వసూలయ్యాయి. ఆ మేరకు స్థానిక అధికారి పాంచజన్యం గారికి విశ్వనాథ సత్యనారాయణతో ఒక చెక్ ఇప్పించాం. స్క్రిప్ట్ చాలా బాగా వచ్చింది.

12. నావెల్ అండ్ ది కాన్ టెంపరరీ సొసైటీ అనే అంశం పై ఇంగ్లీష్ వ్యాసం తెలుగు రచయితల సభల కోసం రాయటం ప్రారంభించాను. 5రూ డెలిగేట్ ఫీజు పంపాను.

19. గిరీశం కొత్తపాతలు స్వగతం/ఏకపాత్రాభినయం --- కె.వి.ఎస్.కె చేత 12 గంటలకు రిహార్సల్స్ చేయించాను. 5-12-62 నాటికంటే బాగుంది. ఎన్. రామారావు తో వాళ్ళు ప్రారంభించబోయే పత్రిక గురించి 7 నుండి 7.30 వరకు సంభాషణ. అనుకున్నది -అయినది నాటకం మొదటి ఇష్యూ కి ఇయ్యటానికి అంగీకరించాను. శర్వాణి అడిగిన కథ పై వ్యాసం 4 పేజీలు రాసాను.

20. భారతి ప్రత్యేక సంచిక కోసం పెద్ద కథ ప్రారంభించాను.

21. గోపీచంద్ పై వ్యాసానికి ఆంధ్రపత్రిక నుండి 15/ రూ తిరిగి పంపించాను.నావెల్&సోషల్ సీన్ పై టైపు చేసిన వ్యాసం రచయితల కాన్ఫరెన్స్ సావనీర్ సంపాదకుడైన టి. వెంకట రత్నానికి రాజమండ్రీ లో అందచేసాను.

23. భారతి కోసం కథ

24. ఒక గంట కథ రాసాను.

25. గుంటూరు లో కాటూరు వెంకటేశ్వర రావు మరణించిన వార్త 4.30 కి

26. ఆఫీసులో కథ 10 పేజీలు రాసాను.

27. కథ మరిన్ని పేజీలు రాసాను. సరిచూచుకొని సవరణలు చేసి పూర్తి చేసాను.

28. కథను భారతికి పంపాను.

.

( కొనసాగింపు వచ్చేనెలలో)

Post your comments